www.vastavam.in

# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక

ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust

| శనివారం | 17-05-2025 |

## అందాల మనసులు...! ఐసీయూలో పలకరింపులు..!!









# రైతుభరోసా ఊసే లేకుండా..

## సీఎం వ్యవసాయశాఖ రివ్యూ...!

(దండుగుల శ్రీనివాస్)

నన్ను కోసినా పైసా ఆదాయం పెరగదు. కోసుకుని తింటారా..? ఉన్న ఆదాయమిదే.. ఏం చేయాలో మీరే చెప్పండని ఉద్యోగుల జీతభత్యాల విషయంలో ఖుల్లంఖుల్లా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి... ఇదే తరహాలో రైతు భరోసా ఊసు కూడా ఎత్తడం లేదు. వ్యవసాయ శాఖ రివ్యూ పెట్టుకుని దాంట్లో కీలకమైన ఈ అంశంపై కనీసం ఓ మాట ముచ్చట కూడా ఎత్తలేదు. వానాకాలం సాగు ముచ్చట్లన్నీ చెప్పాడు. జాగ్రత్తలు, సూచనలు చేశాడు. విత్తనాలు, ఎరువులు విషయం ఆరా తీశాడు. ఆదేశాలిచ్చాడు. హెచ్చరించాడు. ముందుజాగ్రత్తలన్నీ చెప్పాడు. కానీ అసలైన ముచ్చటనే చెప్పలేదు. అంతా దీని గురించే ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. యాసంగి సీజన్ రైతు భరోసానే ఇంకా కంప్లీట్ కాలేదు. మూడెకరాల దాకా ఇచ్చి ఆపేశారు. మార్చి నెలాఖరన్నారు. మే నెలాఖరు వస్తుంది. అసలు అవి ఎప్పుడేస్తారు..? అసలు వేస్తారా ..? వెయ్యరా..? కొంపదీసి నన్ను కోసినా రూపాయి రాదని చెప్పేస్తాడా..? అనే అనుమానాలూ లేకపోలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది కాబట్టి అర్థం చేసుకోవాలని రైతులను కోరుతాడేమో. రైతులు మాత్రం ఇంకా ఆశగానే ఉన్నారు. రేవంత్ ఏదో ఒకటి చేస్తాడు. వేస్తాడు. అని. కానీ ఇప్పుడున్న పరిస్థితి చూస్తే.. సీఎం మాట్లాడే తీరు చూస్తుంటే రైతు భరోసా యాసంగి సీజన్ కంప్లీట్ చేస్తే అదే పదివేలు అన్నట్టుగా ఉంది. వానాకాలం మాత్రం పెండింగ్ పడే చాన్స్ ఉంది. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఏం మాట్లాడినా నమ్మేలా లేరు రైతులు. పూటకో మాట మాట్లాడే తుమ్మలపై రైతులకు నమ్మకం సన్నగిల్లింది. సీఎం రేవంతే మాట్లాడాలె. కానీ ఉద్యోగులకు చెప్పినట్టు చెప్పి తప్పించుకుంటే మాత్రం రైతులు ఊరుకోరు. ఇది కూడా తెలుసు సీఎం సారుకు. మరేం చేస్తాడో చూడాలి.

## మాతో పెట్టుకుంటే మట్టికొట్టుకుపోతారు..!

- పాక్‌కు ప్రతీకారదాడి రుచి చూపాం..!!
- ఆపరేషన్ సిందూర్ సక్సెస్ ర్యాలీ..
- ఆర్మీకి కృతజ్ఞతగా తిరంగా యాత్ర..
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



వాస్తవం, హైదరాబాద్:

భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేడ్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు.



## ఒక్క గింజా బయట అమ్ముకోవద్దు..!

### సన్నవి, దొడ్డువి మొత్తం ధాన్యం కొంటాం..!!

వాస్తవం, సిద్దిపేట:

వరి ధాన్యం కొనుగోలుపై మంత్రులు.. సిఎస్.. జిల్లాల కలెక్టర్లు.. ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు దొడ్డ వడ్లు కొనుగోలు చేస్తుందన్నారు.



# తలోదిక్కు.. చెరోదారి...

## ఏడాది సంబురాలు అవసరమా...?

(దండుగుల శ్రీనివాస్)

బీఆరెస్‌లో కుటుంబ కలహాలున్నాయి. అవి పతాకస్థాయికి చేరుకున్నాయి. ఇది ఎవరు కాదన్నా.. రామన్న హరీశ్ ఇంటికి పోయి కౌగిలించుకున్నా.. ఆ గ్యాప్ పెరిగిందని అందరికీ తెలుసు. చెల్లె కవితదో దారి. అన్న రామన్నది అదే అహంకారదోరణి. హరీశ్‌ది కరివేపాకు పాత్ర. అంతా తలోదిక్కు. మొన్న జరిగిన వరంగల్ సభ అట్టర్ ఫ్లాప్. కేసీఆర్ ఏదో మాట్లాడతాడని అంతా అనుకున్నారు. కానీ పేపర్లు చూసుకుంటూ చదవి ఆ ప్రసంగం అందరినీ ముక్కున వేలేసుకునేలా చేసింది. కొండంత రాగం తీసినట్టుగా ఆ సభ తుస్సుమన్నది. ఈ వేడుకలు ఏడాది పొడువునా చేస్తామని ప్రకటించాడు రామన్న. అసలుకే దిక్కు లేదు. ఏడాది సంబురాలా..? అదీ ఎవరి దారి వాళ్లు చూసుకుంటున్న తరుణంలో. ఆ సభ పెట్టేటప్పుడే చాలా విమర్శలు వచ్చాయి. తెలంగాణ పదమే లేకుండా చేసుకుని బీఆరెస్ అని పెట్టుకుని దానికి రజతోత్సవ వేడుకలా అని తిట్టనివాడు లేడు. నవ్విపోదురు గాక మాకేటి సిగ్గు అన్నట్టుగానే వందల కోట్లు ఖర్చు పెట్టి మరీ నిర్వహించారు వరంగల్ సభ. ఇక ఇప్పుడు ఏడాది వేడుకలు చేద్దామా..? వద్దా..? అనే మీమాసంలో పడిపోయింది పార్టీ. షరా మామూలుగానే కేసీఆర్ మళ్లీ ఫామ్ హౌజ్‌లోకి వెళ్లిపోయాడు. అక్కడే సేద తీరుతున్నాడు. సమయం వచ్చినప్పుడు వస్తా అన్నాడు. ఆ సమయం ఎప్పుడొస్తుందో ఆయనకు తప్ప ఎవడికీ తెలియదు. ఇక బావబామ్మర్దులు ఇద్దరూ గంటల తరబడి చర్చించుకున్నారట. ఏడాది సంబురాల గురించి. అది కానిపోని ముచ్చట అని తెలుసుకున్నారట. ఇప్పటికివీ సంగతులు.

# ఫైనాన్షియల్ ఎమర్జెన్సీ...

## ఫథకాలు, ఉద్యోగుల బకాయిలకు మొండిచేయి..

## ఇదే రేవంత్ పతకం...

## రెండుగా విడిపోయిన మంత్రివర్గం..!



వాస్తవం, హైదరాబాద్:

మంత్రివర్గ విస్తరణ జరగకుండా అడ్డుకుంటున్నదే సిఎం రేవంత్ రెడ్డి అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సం చలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తర ణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహే శ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిం దని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రివర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రు లు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమం త్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోంద న్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైద రాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించ లేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాం గ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నా యని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతు న్నారని చెప్పారు.

ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచన తోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగింద న్నారు. మంత్రులకు సీఎం అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు.